RNI-TELTEL/2017/72695

15 డిసెంబర్ 2022

శుభ

# తెలంగాణ

గురువారం | మేడ్చల్

సంపుటి : 5, సంచిక :286

ఎడిటర్: ఎన్ సీ శేఖర్

వెల: 4 రూ/.

Website: www.subhatelangana.in

Published From Medchal, Circulated at Jagtial, Jangaon, Jayashankar, Bhoopalpally, Jogulamba Gadwal, Kamareddy, Karimnagar, Khammam, Komaram Bheem Asifabad, Mahabubabad, Mahabubnagar, Mancherial, Medak, Medchal, Nagarkurnool, Nalgonda, Nirmal, Nizamabad, Peddapalli, Rajanna Sircilla, Rangareddy, Sangareddy, Siddipet, Suryapet, Vikarabad, Wanaparthy, Warangal (Rural), Warangal (Urban), Yadadri, Bhuvanagiri.

## ఈనెల 28న ములుగు జిల్లాకు రాష్ట్రపతి ద్రౌపది ముర్ము



హైదరాబాద్ : ఈనెల 28వ తేదీన భారత రాష్ట్రపతి ద్రౌ పది ముర్ము ములు గు జిల్లాకు రానున్నా రు. జిల్లాలోని వెంకటాపూర్ మండలం పాలంపేట గ్రామంలో రామప్ప దేవాలయాన్ని సందర్శించనున్నారు. అద్భుత శిల్ప సంపదకు నెలవైన రామప్ప ఆలయానికి యునెస్కో ప్రపంచ వారసత్వ సంస్కృతి హెూదా దక్కిన సంగతి తెలిసిందే. రామప్పను సందర్శించేందుకు విచ్చేయనున్న రాష్ట్రపతి ముర్ము.. రామప్ప అభివృద్ధి కోసం కేంద్ర పురావస్తు శాఖ ఆధ్వర్యంలో చేపట్టిన ప్రసాద్ ప్రాజెక్టును ప్రారంభించనున్నారు.

## ఖర్గేతో కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి భేటీ



హైదరాబాద్(శుభ తెలంగాణ): ఢిల్లీలో ఏఐసీసీ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గేతో కాంగ్రెస్ ఎంపీ కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి భేటీ అయ్యారు. రాష్ట్రంలో కాంగ్రెస్ పరిస్థితులపై ఆయనతో చర్చించినట్టు తెలుస్తోంది. మునుగోడు ఎన్నికల నేపథ్యంలో కోమటిరెడ్డికి కాంగ్రెస్ షోకాజ్ నోటీసు జారీ చేసింది. పీసీసీ కమిటీలపై ఆయన అసంతృప్తి వ్యక్తం చేశారు. ఈ నేపథ్యంలో ఖర్గేతో కోమటిరెడ్డి భేటీ కావడం ఆసక్తికరంగా మారింది. ఈ నెల 10వ తేదీన

-మిగతా 2లో

## జాబ్‌మేళాల ప్రణాళిక ఏమిటి?

### రాష్ట్ర ప్రభుత్వాలతో సంప్రదించారా?

### ఏ శాఖ ద్వారా ఎన్ని ఉద్యోగాలిచ్చారు?



హైదరాబాద్(శుభ తెలంగాణ): కేంద్రాన్ని ప్రశ్నించిన బీఆర్ఎస్ నేత నామా నాగేశ్వరర్ రావు హైదరాబాద్, డిసెంబర్ 13 (నమస్తే తెలంగాణ): దేశవ్యాప్తంగా జాబ్ మేళాలను నిర్వహించి నిరుద్యోగులకు ఉపాధి కల్పించేందుకు కేంద్ర ప్రభుత్వం వద్ద ఉన్న ప్రణాళిక ఏమిటో వెల్లడించాలని బీఆర్ఎస్ లోక్‌సభా పక్ష నేత నామా నాగేశ్వరరావు డిమాండ్ చేశారు. రాష్ట్ర ప్రభుత్వాలతో సంప్రదించి ఏమైనా ప్రణాళిక రూపొందించారా? అని సోమవారం లోక్‌సభలో లిఖితపూర్వకంగా ప్రశ్నించారు. నిరుద్యోగులకు జాబ్ మేళాలు ఏ మేరకు ఉపయోగపడుతున్నాయని నిలదీశారు. ఉత్తరప్రదేశ్ సహా అన్ని రాష్ట్రాల్లో జాబ్ మేళాల నిర్వహణకు సంబంధించిన సమగ్ర సమాచారాన్ని జిల్లాలవారీగా తెలియజేయాలని, ఏ శాఖ ద్వారా ఎన్ని ఉద్యోగాలు కల్పించారో చెప్పాలని కోరారు. గత ఐదేండ్లలో నిర్వహించిన జాబ్ మేళాల వివరాలు తెలియజేయాలన్నారు. వర్చువల్ పద్ధతిలో జాబ్ మేళాల నిర్వహణకు గ్రామీణ, మారుమూల ప్రాంతాల్లో మౌలిక సదుపాయాల విషయంలో ఎదురవుతున్న సమస్యల పరిష్కారానికి

-మిగతా 2లో

# బీఆర్ఎస్ జెండా ఆవిష్కరించిన సీఎం కేసీఆర్



- కార్యాలయం వద్ద రాజశ్యామల యాగాన్ని నిర్వహించిన కేసీఆర్
- అనంతరం జెండాను ఆవిష్కరించి, తన ఛాంబర్ లో కూర్చున్న బీఆర్ఎస్ అధినేత
- బీఆర్ఎస్ కార్యాలయం వద్ద నెలకొన్న సందడి

హైదరాబాద్(శుభ తెలంగాణ):ఢిల్లీలో బీఆం ఎస్ పార్టీ కార్యాలయాన్ని పార్టీ అధినేత, సీఎం కేసీఆర్ ప్రారంభించారు. తొలుత పా ర్టీ కార్యాలయ ఆవరణలో ఆయన బీఆర్ఎస్ జెండా ఎగురవేశారు. అనంతరం వేద పండితుల మంత్రోచ్చారణల మధ్య పార్టీ ఆఫీసు ఓపెన్ చేశారు. ఈ కార్యక్రమంలో కర్నాటక మాజీ సీఎం కుమారస్వామి, యూపీ మాజీ ముఖ్యమంత్రి అఖిలేష్ యాదవ్ తో పాటు వివిధ రాష్ట్రాలకు చెందిన రైతు సంఘం నాయకులు పాల్గొన్నారు. పార్టీ ఆఫీసును ప్రారంభించిన అనంతరం కేసీఆర్ కార్యాలయం అంతటా కలియదిరిగారు. ఆ తర్వాత తనకు కేట ాయించిన ఛాంబర్?లో కూర్చున్న బీఆర్ఎస్ అధినేత.. కార్యక్ర మానికి హాజరైన నాయకులతో కాసేపు ముచ్చటించారు. ఆ తర్వాత ముహూర్తం మేరకు టైం చూసుకుని బీఆర్ఎస్ అధినేతగా తొలి సంతకం చేశారు. అంతకు ముందు ఢిల్లీలో

-మిగతా 2లో

## బీఆర్ఎస్ ఆఫీస్ ఓపెనింగ్‌కు కేటీఆర్ గైర్హాజరు



హైదరాబాద్(శుభ తెలంగాణ): ఢిల్లీలో భారతీయ రాష్ట్ర సమితి ఆఫీసును సీఎం కేసీఆర్ ఘనంగా ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి టీఆర్ఎస్ ఎమ్మెల్సీ కవిత, %ఖూ% మాజీ సీఎం అఖిలేశ్ యాదవ్, కర్ణాటక మాజీ సీఎం కుమార స్వామి, తమిళనాడుకు చెందిన విడుతలై చిరుతైగల్ కచ్చి పార్టీ ఎంపీ చిదంబరంతో పాటు పలు రాష్ట్రాల రైతు సంఘం నాయకులు హాజరయ్యారు. అయితే ఈ కార్యక్రమానికి మంత్రి కేటీఆర్ హాజరుకాలేదు.

కేసీఆర్ కుటుంబంలో లుకలుకలు : రేవంత్

బీఆర్ఎస్ గా పేరు మారినంత మాత్రాన బుద్ధి మారదని పీసీసీ చీఫ్ రేవంత్ రెడ్డి అన్నారు. ఇన్నేళ్లలో అవినీతిలో, అధికార దుర్వినియోగంలో, కుటుంబ పాలన విషయంలో ఎలాంటి మార్పు లేదన్నారు. ఇప్పుడు కుటుంబ సభ్యులు పెరగటం.. ఒక్కరాష్ట్రంలో పంపకా

-మిగతా 2లో

## షర్మిలను ఎందుకు టార్గెట్ చేస్తున్రు



హైదరాబాద్(శుభ తెలంగాణ): వైఎస్సార్టీపీ చీఫ్ షర్మిలను ఎందుకు టార్గెట్ చేస్తున్నారని పోలీసులను హైకోర్టు ప్రశ్నించింది. షర్మిల ఇంటి ముందు బారికేడ్లను తొలగించాలని ఆదేశించింది. షర్మిల ఇంటిముందు పోలీసులు ఎందుకు మెహరించారని ప్రశ్నించింది. షర్మిల దాఖలు చేసిన పిటిషన్?పై న్యాయస్థానం విచారణ జరిపింది. షర్మిలను నిన్న కోర్టుకు రాకుండా పోలీసులు అడ్డుకున్నారని ఆమె తరపు న్యాయవాది వాదించారు. ఇంట్లో నుండి బయటికి రానివ్వకుండ

-మిగతా 2లో

## బోష్ సాఫ్ట్ వేర్ కార్యాలయాన్ని ప్రారంభించిన కేటీఆర్



హైదరాబాద్(శుభ తెలంగాణ): అనేక అంతర్జాతీయ సంస్థలు హైదరాబాద్ లోనే ఉన్నాయని.. గడిచిన ఏడాది కాలంలో లక్షన్నరకు పైగా ఉద్యో గాలు కల్పించినట్లు మంత్రి కేటీఆర్ తెలిపారు. ఇవాళ రాయదుర్గంలో బోష్ గ్లోబల్ సాఫ్ట్ వేర్ టెక్నాలజీ కొత్త కార్యాలయాన్ని ఆయన ప్రారంభించారు. అనంతరం మాట్లాడిన కేటీఆర్ తెలంగాణ

-మిగతా 2లో



## ఉక్రెయిన్ రాజధానిలో పేలుళ్ల మోత...

### 13 డ్రోన్లను కూల్చివేశామన్న జెలెన్ స్కీ

హైదరాబాద్(శుభ తెలంగాణ): గత కొన్నిరోజులుగా ఉక్రెయిన్ పై పరిమితస్థాయిలో దాడులు చేస్తున్న రష్యా తాజాగా తీవ్రత పెంచింది. నేడు ఉక్రెయిన్ రాజధాని కీవ్ ను లక్ష్యంగా చేసుకుని దాడులు చేపట్టింది. కీవ్ నడిబొడ్డున పేలుళ్ల మోత వినిపించిందని నగర మేయర్

-మిగతా 2లో

## మేఘాలయలో ఆపరేషన్ ఆకర్ష్.. బీజేపీలోకి నలుగురు ఎమ్మెల్యేలు

హైదరాబాద్(శుభ తెలంగాణ):ఎన్నికల వేళ.. మేఘాలయలో బీజేపీ ఆపరేషన్ ఆకర్ష్ మొదలు పెట్టింది. నేషనల్ పీపుల్స్ పార్టీకి చెందిన నలుగురు ఎమ్మెల్యేలు బీజే పీలో చేరారు. వారికి జేపీ నడ్డా కమలం కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. అనుభవజ్ఞుల చేరికతో పార్టీ మరింత బలం గా మా రిందని అసోం సీఎం హిమంత బిశ్వ శర్మ అన్నా రు. నరేం ద్ర మోడీ నాయకత్వంలో ఈశాన్య రాష్ట్రాలు ఎన్నడూలేనంత అభివృద్ధి సాధిం చాయన్నారు. మేఘాలయాతో పాటు.. త్రిపుర, నాగాలాండ్ అసెంబ్లీ ఎన్నికల్లో అద్భుత విజయం సాధిస్తామన్నారు.



## సీఎం కేసీఆర్ కు శుభాకాంక్షలు తెలిపిన తెలంగాణ రాష్ట్ర న్యాయవిభాగం న్యాయవాదులు..

### అపూర్వ ఘట్టం ఆవిష్కృత మైంది బారాస న్యాయవాదులు కళ్యాణ్ రావు,లాలితారెడ్డి,జక్కుల లక్ష్మణ్..



ఢిల్లీ /డిసెంబర్ 14 (శుభ తెలంగాణ) భారత్ రాష్ట్ర సమితి కేంద్ర కార్యాలయం ప్రారంభోత్సవం సందర్భంగా ఢిల్లీ లో తెలంగాణ సీఎం.కేసిఆర్ ను మరియు ప్రణాళిక సంగం వైస్ చైర్మన్ బోయినపల్లి వినోద్ కుమార్ ను కిలిసి బిఆర్ఎస్ పార్టీ ఆవిర్భవించిన సందర్భంగా శుభాకాంక్షలు తెలిపిన బారాస తెలంగాణ రాష్ట్ర న్యాయవిభాగం న్యాయవాదులు సి.కళ్యాణ్ రావు,లాలితారెడ్డి,జక్కుల లక్ష్మణ్,వేణు గోపాల్ రావు,శ్రీనివాస్ నాయక్ తదితరులు.ఈ సందర్భంగా

-మిగతా 2లో

## బీఆర్ఎస్ వైరస్.. బీజేపీ వ్యాక్సిన్



హైదరాబాద్(శుభ తెలంగాణ): ఫాంహౌస్ కేసులో ఫిర్యాదు చేసిన ఎమ్మెల్యేల్లో కొందరిపై డ్రగ్స్ ఆరోప ణలున్నాయని బీజేపీ రాష్ట్ర అధ్యక్షులు బండి సంజ య్ అన్నారు. డ్రగ్స్ కేసులో ఉన్న వారి గురించి తెలుసుకునేందుకు బెంగళూరుకు లీగల్ టీంను పంపించినట్లు చెప్పారు. లీగల్ టీం వెళ్లగానే హడావుడిగా రోహిత్ రెడ్డి స్టేట్‌మెంట్ రికార్డు చేశారని తెలిపారు. బీఆర్ఎస్ అనేది ఓ వైరస్ అయి తే బీజేపీ ఓ వ్యాక్సిన్ అని..ప్రజలు వాక్సిన్‌నే కోరు కుంటారని అన్నారు. తన పాదయాత్రకు ప్రజల నుంచి బ్రహ్మాండమైన

-మిగతా 2లో

## ఎయిమ్స్ సర్వర్లపై దాడి వెనుక చైనా హ్యాకర్ల హస్తం ఉంది



- ఇటీవల ఎయిమ్స్ కంప్యూటర్లపై హ్యాకర్ల దాడి
- లక్షల మంది రోగుల కీలక సమాచారంపై ఆందోళన
- చర్యలు చేపట్టిన కేంద్రం
- హ్యాకర్ల నుంచి ఎయిమ్స్ సర్వర్లకు విముక్తి

-మిగతా 2లో

హైదరాబాద్(శుభ తెలంగాణ): దేశ రాజధాని ఢిల్లీలోని ఎయిమ్స్ (ఆలిండియా ఇన్ స్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్సెస్) కంప్యూటర్ వ్యవ స్థలపై ఇటీవల హ్యాకర్లు పంజా విసిరిన సంగతి తెలిసింది. దాంతో రోజుల తరబడి మెయిన్ సర్వర్లు మూగబోయాయి. లక్షల మంది రోగుల కీలక సమాచారం భద్రతపై తీవ్ర ఆందోళనలు నెలకొన్నాయి. ముఖ్యంగా

# చైనా సైనికులను తరిమికొట్టిన భారత సైన్యం..



ఇండో–చైనీస్ సరిహద్దుల్లో భారత సైన్యం చైనా నేతృత్వంలోని పీపుల్ లిబరేషన్ ఆర్మీ (పీఎల్ఏ) మళ్లీ ఘర్షణకు దిగాయి. ఈ తాజా ఘర్షణ వివరాలు పూర్తిగా అందుబాటులో లేనప్పటికీ వాస్తవ నియంత్రణ రేఖ (ఎల్ఏసి) వద్ద చైనా యథాతథ స్థితిని మార్చిందని ఆరోపిస్తూ కేంద్ర రక్షణ మంత్రి రాజ్నాథ్ సింగ్ పార్లమెంటులో ఒక ప్రకటన చేశారు. ఈ నేపథ్యంలో భారత్ చైనా సైన్యం మధ్య జరిగిన ఘర్షణకు సంబంధించిన వీడియో సోషల్ మీడియాలో వైరల్గా మారింది. అనుమతి లేకుండా భారత భూభాగంలోకి ప్రవేశించడానికి ప్రయత్నించినందుకు సరిహద్దు రేఖను కూడా మార్చడానికి ప్రయత్నించినందుకు చైనా సైనికులను భారత సైన్యం తరిమికొట్టింది. వందల మంది చైనా సైనికులను కేవలం పదుల సంఖ్యలో మాత్రమే ఉన్న భారత సైన్యం దీటుగా ఎదుర్కొని కర్రలతో వారిని తరిమి తరిమికొట్టింది. అక్రమంగా భారత గడ్డపైకి అడుగుపెట్టినందుకు చైనా సైనికులను చెక్క కర్రలు లోహపు కడ్డీలతో భారత సైనికులు కొట్టడం వీడియోలో మనకు కనిపిస్తుంది. భారత సైనికులు కనికరం లేకుండా చైనా సైన్యానికి ధీటుగా సమాధానం ఇచ్చారు. అయితే ఇది తాజా వీడియోనా లేక పాతదా అనేది స్పష్టంగా తెలియరాలేదు. అరుణాచల్ ప్రదేశ్లోని తవాంగ్లో భారత్ – చైనా సైన్యాల మధ్య ప్రస్తుత ఘర్షణ జరిగింది.. ఇది 1962 కాదని సరిహద్దుల వద్ద చైనా దురాక్రమణకు వ్యతిరేకంగా దాడి చేయగల సామర్థ్యం భారత్కు ఉందని చైనాకు ఇప్పటికే భారత నేతలు హెచ్చరికను పంపారు. ప్రస్తుతం చైనా సైనికులను తరిమికొట్టిన భారత జవాన్ల వీడియోను తెగ షేర్లు చేస్తూ వైరల్ చేస్తున్నారు. భారత సైనికుల వీరధైర్యాన్ని కొనియాడుతున్నారు. ఈ వీడియో వైరల్ అవుతోంది.

# 17 ఏళ్ల స్కూలు బాలిక ముఖంపై యాసిడ్ పోసిన యువకులు..

నానాటికీ పెరుగుతున్న క్రైమ్ రేట్ కారణంగా ఢిల్లీని దేశ క్రైమ్ క్యాపిటల్గా మీడియా ప్రొజెక్ట్ చేస్తోంది. ఇప్పుడు ఢిల్లీలో పాఠశాల విద్యార్థినిపై పట్టపగలు యాసిడ్ దాడికి పాల్పడిన మరో దారుణమైన ఘటన అందిరినీ షాక్ కు గురిచేసింది.. ఈ ఘటన కెమెరాకు చిక్కింది. బైక్ పై వచ్చిన ఇద్దరు యువకులు 17 ఏళ్ల ఓ అమ్మాయిపై యాసిడ్ పోసి పారిపోయారు. ఈ దారుణ ఘటన పశ్చిమ ఢిల్లీలోని ఉత్తమ్ నగర్ లో కలకలం రేపింది. ఆమెను ఆస్పత్రికి తరలించిన పోలీసులు చికిత్స అందిస్తున్నారు.

బుధవారం ఉదయం 9 గంటలకు ఈ ఘటన జరిగింది. తీవ్రంగా గాయపడిన బాధితుడిని సఫ్దర్జంగ్ ఆసుపత్రికి తరలించారు. సీసీటీవీలో రికార్డైన విజువల్స్ ప్రకారం యువతి రోడ్డు పక్కన తన చెల్లితో కలిసి నడుస్తుండగా బైక్పై వచ్చిన ఇద్దరు దుండగులు ఆమె ముఖంపై యాసిడ్ విసిరారు. వారు వెంటనే అక్కడి నుండి పారిపోయారు. ఆమె ముఖంపై యాసిడ్ పడడంతో బాలిక వెంటనే పరిగెత్తింది. నొప్పితో విలవిలలాడింది. ఇందుకు సంబంధించిన దృశ్యాలు సీసీటీవీలో రికార్డ్ అయ్యాయి. పోలీసు అధికారులు డీసీపీ ద్వారక ఆస్పత్రికి చేరుకుని ప్రస్తుతం బాలిక బంధువుతో మాట్లాడుతున్నారు. తమకు తెలిసిన ఇద్దరు వ్యక్తులపై ఇప్పటికే అ నుమానం పెంచుకున్నారు. వారిలో ఒకరిని ఇప్పటికే అదుపులోకి తీసుకున్నారు. ప్రస్తుతం బాలిక ఆసుపత్రిలో చికిత్స పొందుతోంది దీనిపై వైద్యులు త్వరలో హెల్త్ బులెటిన్ విడుదల చేయనున్నారు. విచారణ జరుగుతోందని మరిన్ని వివరాలు త్వరలో వెల్లడిస్తామని తెలిపారు. బాలిక ఇద్దరు వ్యక్తుల పేర్లు చెప్పిందని వారిలో ఒకరిని అరెస్ట్ చేశఆమని పోలీసులు తెలిపారు. యాసిడ్ దాడి ఘటనపై ఢిల్లీ మహిళా కమిషన్ చైర్ పర్సన్ స్వాతి మలివాల్ ఆగ్రహం వ్యక్తం చేశారు. నిందితులపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

# ఆర్బీఐ వద్దన్నా.. జగన్ ప్రభుత్వం మరో రూ.2300 కోట్ల కొత్త అప్పులు!

ఆంధ్రప్రదేశ్ లో జగన్ ప్రభుత్వం తీవ్ర ఆర్థిక ఇబ్బందుల్లో ఉందని మీడియాలో వార్తలు వస్తున్న సంగతి తెలిసిందే. డిసెంబర్ నెల రెండు వారాలు గడిచిపోయినా ఇంతవరకు చాలా మంది ప్రభుత్వ ఉద్యోగులకు జీతాలు పెన్షన్లు చెల్లించలేదని మీడియా కథనాలు పేర్కొంటున్నాయి. జీతాలు పింఛన్ల రూపంలో రూ.2500 కోట్లు చెల్లించాల్సి ఉందని ప్రధాన మీడియా పేర్కొంది. ఇలాంటి పరిస్థితుల్లో మరో రెండు కార్పొరేషన్లను అడ్డం పెట్టుకుని జగన్ ప్రభుత్వం మరో రూ.2300 కోట్లు అప్పు తెచ్చుకుందని ప్రధాన మీడియా కథనాలు పేర్కొంటున్నాయి. కొత్తగా తెచ్చిన ఈ అప్పుల్లో దాదాపు రూ.2000 కోట్ల వరకు రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (ఆర్బీఐ)కి ఓవర్ డ్రాఫ్ట (ఓడీ) కింద చెల్లించాల్సిన మొత్తమేనని మీడియా కథనాలు వివరిస్తున్నాయి. డిసెంబర్ 17వ తేదీలోగా తమ ఓవర్ డ్రాఫ్ట (ఓడీ) అప్పు చెల్లించకపోతే రాష్ట్ర ప్రభుత్వ చెల్లింపులు పూర్తిగా నిలిపివేస్తామని ఆర్బీఐ ఇటీవల హెచ్చరించిన విషయం తెలిసిందే. ఆ సమయానికి ఇంకా రాష్ట్రంలో ప్రభుత్వ ఉద్యోగులకు 40 శాతం వేతనాలు కూడా చెల్లించలేదని సమాచారం. దీంతో ఉద్యోగ సంఘాలు పెద్ద ఎత్తున ఆందోళన వ్యక్తం చేస్తున్నాయి. సంక్రాంతి తర్వాత నుంచి తమ డిమాండ్లను సాధించుకోవడానికి ప్రత్యక్ష కార్యాచరణకు సిద్ధమవుతున్నాయి. దీంతో జగన్ ప్రభుత్వం తాజాగా మరో రెండు కార్పొరేషన్ల పేరుతో బ్యాంకుల నుంచి రూ.2300 కోట్ల అప్పు తెచ్చిందని ప్రధాన మీడియా చెబుతోంది. ఈ మేరకు డిసెంబర్ 13న యూనియన్ బ్యాంక్ బ్యాంక్ ఆఫ్ బరోడా నుంచి రూ.2300 కోట్ల అప్పు జగన్ ప్రభుత్వం అప్పు తెచ్చింది. ఇందులో రూ.2వేల కోట్లను ఓడీ కింద రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియాకు చెల్లించిందని తెలుస్తోంది. మిగిలిన మొత్తంతో పెండింగ్లో ఉన్న జీతాలను కొంత మేరకు చెల్లించిందని అంటున్నారు. ఉద్యోగులకు పూర్తిస్థాయిలో వేతనాలు చెల్లించాలంటే మళ్లీ ఆర్బీఐ దగ్గర ఓవర్ డ్రాఫ్ట (ఓడీ)కీ వెళ్లాల్సిందేనని చెబుతున్నారు. మరోవైపు.. వేజ్ అండ్ మీన్స్ స్పెషల్ డ్రాయల్ లిమిట్స్ రూపంలో దాదాపు రూ.2500 కోట్లు ఇప్పటికీ ఆర్బీఐకి చెల్లించాల్సి ఉందని మీడియా కథనాలు పేర్కొంటున్నాయి.

# సీఎం కేసీఆర్ కు శుభాకాంక్షలు తెలిపిన తెలంగాణ రాష్ట్ర న్యాయవిభాగం న్యాయవాదులు..

-మొదటి పేజి తరువాయి

తెలంగాణ రాష్ట్ర న్యాయవిభాగం న్యాయవాదులు జక్కుల లక్ష్మణ్ మాట్లాడుతూ అపూర్వ ఘట్టం ఆవిష్కృతమైందని గుణాత్మక మార్పు కోసం నడుంకట్టిన తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి బిఆర్ఎస్ అధ్యక్షులు కే చంద్రశేఖర రావు కు ప్రత్యేక కృతజ్ఞతలు అలాగే శుభాకాంక్షలు తెలిపినట్లు పేర్కొన్నారు.

# తవాంగ్ ఘటనపై ఉభయసభల్లో గందరగోళం

**హైదరాబాద్(శుభ తెలంగాణ):** ఏతవాంగ్ ఘర్షణపై పార్లమెంట్ ఉభయసభల్లో గందరగోళం నెలకొంది. ఘటనపై చర్చ జరపాలని విపక్షాలు పట్టుబట్టాయి. అయితే తవాంగ్ ఇష్యూపై సమగ్ర చర్చకు సభాపతి అనుమతించలేదు. ఈ అంశంపై ప్రతిపక్షాలు నోటీసులు ఇవ్వలేదని..చర్చకు అనుమతించేది లేదని చైర్మన్ తెలిపారు. దీంతో రాజ్యసభ నుంచి 17 పార్టీలు వాకౌట్ చేశాయి. తాము దేశానికి, సైన్యానికి అండగా ఉంటామని కాంగ్రెస్ పార్టీ చీఫ్ మల్లికార్జున ఖర్గే తెలిపారు. తవాంగ్ ఘటనపై లోతైన చర్చ జరగాల్సిన అవసరం ఉందన్నారు. నిర్మలా సీతారామన్ ఇతర దేశాల కరెన్సీతో పోల్చితే భారత రూపాయి బలపడుతోందని లోక్ సభలో నిర్మలా సీతారామన్ తెలిపారు. ద్రవ్యోల్బణాన్ని కేంద్రం మరింత తగ్గిస్తోందని చెప్పారు. నిత్యావసర వస్తువుల పరిస్థితిని ప్రభుత్వం నిరంతరం గమనిస్తోందన్నారు. రిటైల్ ద్రవ్యోల్బణం నవంబర్ లో 11నెలల కనిష్ట స్థాయికి పడిపోయిందన్నారు. ప్రధానంగా ఆహార వస్తువుల ధరలు తగ్గించడం ద్వారా జీడీపీలో 6.4 శాతం ద్రవ్య లోటు లక్ష్యాన్ని చేరుకున్నామని నిర్మలా సీతారామన్ అన్నారు.

**నితిన్ గడ్కరీ**

ఈ ఆర్థిక సంవత్సరంలో 438 జాతీయ రహదారులు పూర్తవుతాయని రాజ్యసభలో మంత్రి నితిన్ గడ్కరీ లిఖితపూర్వక సమాధానం ఇచ్చారు. 268 ప్రాజెక్టుల పనుల్లో నిధుల కొరతతో జాప్యం జరుగుతోందన్నారు. ప్రభుత్వం మంజూరు చేసిన ప్రాజెక్టులను నిరంతరం పర్యవేక్షిస్తామన్నారు. కొన్ని రాష్ట్రాల్లో భూసేకరణ ఆలస్యం కారణంగా ప్రాజెక్టుల్లో జాప్యం జరుగుతోందని చెప్పారు.

**అశ్విని వైష్ణవ్**

కొన్ని రాజకీయ పార్టీల కారణంగా %దీూచీూ% తీవ్రంగా నష్టపోయిందని సమాచార ప్రసార శాఖ మంత్రి అశ్విని వైష్ణవ్ అన్నారు. బీఎస్ఎన్ఎల్ పునరుద్ధరణ కోసం రూ.లక్షా 64 కోట్ల విలువైన భారీ ప్రాజెక్టుకు మోడీ ఆమోదం తెలిపారన్నారు. ఇది టెలికాం %ూాఖ%ని పూర్తిగా మారుస్తుందన్నారు. ప్రస్తుతం బీఎస్ఎన్ఎల్ సంస్థ సంక్షోభ దశలో ఉందన్నారు..యూపీఏ హయాంలోనే దీన్ని నిర్వీర్యం చేశారని ఆరోపించారు. మంత్రి ప్రకటనపై విపక్షాలు సభలో నిరసన తెలియజేశాయి.



**జితేంద్ర సింగ్**

కేంద్ర ప్రభుత్వం సంస్థల్లో దాదాపు 9 లక్షల 79 వేల పోస్టులు ఖాళీగా ఉన్నాయని లోక్ సభకు కేంద్ర సహాయ మంత్రి జితేంద్ర సింగ్ లిఖితపూర్వక సమాధానం ఇచ్చారు. ఖాళీల భర్తీ నిరంతర ప్రక్రియ అన్నారు. ఇటు సివిల్ సర్వీస్ లో 1472 పోస్టులు ఖాళీగా ఉన్నాయని తెలిపారు. 2020 నుంచి జమ్మూకాశ్మీర్ లో తొమ్మిది మంది కాశ్మీరీ పండిట్లు హత్యకు గురయ్యారని మరో మంత్రి నిత్యానందరాయ్ చెప్పారు.

యూపీలోని కొన్ని ప్రాంతాల్లో గోండు సామాజిక వర్గాన్ని ఎస్టీ కేటగిరిలో చేర్చే బిల్లుకు పార్లమెంట్ ఆమోదం తెలిపింది. ఈ బిల్లు ఉత్తరప్రదేశ్ కు వర్తించే విషయంలో రాజ్యాంగ షెడ్యూల్ తెగలు, రాజ్యాంగ షెడ్యూల్ కులాల ఆర్డర్ లను సవరించింది.

# ఉక్రెయిన్ రాజధానిలో పేలుళ్ల మోత...

-మొదటి పేజీ తరువాయి

విటాలీ క్లిచ్కో వెల్లడించారు. సెంట్రల్ షెవ్ చెంకివ్ స్కీ జిల్లా పేలుళ్లతో దద్దరిల్లిందని, అత్యవసర బృందాలను వెంటనే తరలించామని చెప్పారు. కాగా, రాజధాని కీవ్ లో పేలుళ్లపై ఉక్రెయిన్ అధ్యక్షుడు వొలోదిమిర్ జెలెన్ స్కీ స్పందించారు. రష్యా దాడులకు ఉక్రెయిన్ గగనతల రక్షణ వ్యవస్థ దీటుగా బదులిచ్చిందని తెలిపారు. ఈ ఉదయం జరిగిన దాడుల్లో 13 ఇరాన్ తయారీ షాహెద్ డ్రోన్లను తమ బలగాలు కూల్చివేశాయని ప్రకటించారు. ఈ ఉదయం కీవ్ లో ఒక్కసారిగా గగనతల దాడుల సైరన్ మోగడంతో నగరంలో తీవ్ర భయాందోళనలు నెలకొన్నాయి. రష్యా డ్రోన్లు కీవ్ నగరంలోని ఓ పరిపాలనా భవనంతో పాటు, నాలుగు నివాస సముదాయాలను ధ్వంసం చేసినట్టు ఉక్రెయిన్ సైనిక వర్గాలు వెల్లడించాయి.

ఉక్రెయిన్ గగనతల రక్షణ వ్యవస్థ క్రియాశీలకంగా వ్యవహరిస్తోందని, ప్రజలు సురక్షిత ప్రాంతాల్లో తలదాచుకోవాలని, షెల్టర్లకు తరలివెళ్లాలని కీవ్ గవర్నర్ కులేబా సలహా ఇచ్చారు. ఉక్రెయిన్ విద్యుత్, ఇంధన, మౌలిక సదుపాయాల వ్యవస్థలను లక్ష్యంగా చేసుకుని రష్యా ఈ దాడులు చేపట్టినట్టు తెలుస్తోంది.

# ఎయిమ్స్ సర్వర్లపై దాడి వెనుక చైనా హ్యాకర్ల హస్తం ఉంది

-మొదటి పేజీ తరువాయి

ఈ ఆసుపత్రిలో దేశంలోని అత్యున్నతస్థాయి ప్రముఖులు చికిత్స పొందుతుంటారు. వారికి చెందిన సమాచారం కూడా హ్యాకర్ల పాలయ్యే ప్రమాదం నెలకొంది. దీనిపై కేంద్ర హోంశాఖ, కంప్యూటర్ ఎమర్జెన్సీ రెస్పాన్స్ టీమ్ (సెర్ట్) దర్యాప్తు చేశాయి. ఎయిమ్స్ కంప్యూటర్లపై దాడికి పాల్పడింది చైనా హ్యాకర్లేనని కేంద్ర ప్రభుత్వ వర్గాలు తెలిపాయి. అంతేకాదు, హ్యాకర్ల అధీనం నుంచి ఎయిమ్స్ కంప్యూటర్లకు విముక్తి కల్పించినట్టు వెల్లడించాయి. ఆ కంప్యూటర్లలోని కీలక సమాచారాన్ని తిరిగి పొందినట్టు వివరించాయి. ఓవరాల్ గా ఎయిమ్స్ కు చెందిన 5 సర్వర్లను హ్యాకర్లు తమ అధీనంలోకి తీసుకున్నారని, ఇప్పుడు పరిస్థితి అదుపులోకి వచ్చిందని కేంద్ర ఆరోగ్య శాఖ అధికారులు పేర్కొన్నారు. కాగా, హ్యాకింగ్ కు పాల్పడిన సైబర్ నేరగాళ్లు రూ.200 కోట్లను క్రిప్టో కరెన్సీ రూపంలో చెల్లించాలని డిమాండ్ చేసినట్టు వచ్చిన వార్తలను పోలీసులు ఖండించారు.

# బీఆర్ఎస్ జెండా ఆవిష్కరించిన సీఎం కేసీఆర్

-మొదటి పేజీ తరువాయి

కొత్తగా నిర్మించిన బీఆర్ఎస్ కార్యాలయానికి సీఎం కేసీఆర్ జేడీఎస్ నేత కుమారస్వామి, ఎస్పీ నేత అఖిలేష్ యాదవ్?లతో కలిసి చేరుకున్నారు. పార్టీ కార్యకర్తలు వారికి ఘన స్వాగతం పలికారు. పార్టీ ఆఫీస్ ఆవరణలో నిర్వహించిన రాజశ్యామల యాగంలో సీఎం కేసీఆర్ కుటుంబసభ్యులతో కలిసి పాల్గొన్నారు. అఖిలేష్ యాదవ్, కుమారస్వామి సైతం యాగశాలను దర్శించుకుని పూజల్లో పాల్గొన్నారు. రైతు సంఘం నేతలు సైతం యాగానికి హాజరయ్యారు. ఉదయం సీఎం సతీమణి శోభ, ఎమ్మెల్సీ కవిత, ఇతర కుటుంబ సభ్యులు బీఆర్ఎస్ పార్టీ ఆఫీస్ కు వచ్చారు. అక్కడ యాగశాలలో ప్రత్యేక పూజలు చేశారు.

# జాబ్మేళాల ప్రణాళిక ఏమిటి?

-మొదటి పేజీ తరువాయి

కేంద్రం చేపడుతున్న చర్యలేమిటో చెప్పాలని నామా విజ్ఞప్తి చేశారు. దీనిపై కేంద్ర కార్మిక, ఉపాధి కల్పన శాఖ మంత్రి రామేశ్వర్ స్పందిస్తూ.. రాష్ట్ర ప్రభుత్వాలను సంప్రదించడంతోపాటు వివిధ శాఖల ద్వారా జాబ్ మేళాలు నిర్వహిస్తున్నట్టు లిఖితపూర్వకంగా సమాధానమిచ్చారు. నిరుద్యోగులకు కెరీర్ కౌన్సెలింగ్, వొకేషనల్ గైడెన్స్, సిల్ డెవలప్మెంట్ సేవలు అందిస్తున్నట్టు తెలిపారు. దేశంలో కొత్తగా 370 మాడల్ కెరీర్ సెంటర్ల ఏర్పాటుకు కేంద్రం ఆమోదం తెలిపిందని చెప్పారు.

# ఖర్గేతో కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి భేటీ

-మొదటి పేజీ తరువాయి

ఎఐసీసీ టీపీసీసీ కమిటీలను ప్రకటించింది. ఈ కమిటీల్లో కోమటిరెడ్డి వెంకట్ రెడ్డికి చోటు దక్కలేదు. అలాగే టీపీసీసీ కమిటీల నియామకంలో కొందరు సీనియర్లకు చోటు దక్కని విషయాన్ని వెంకట్ రెడ్డి ఖర్గేకు వివరించారని సమాచారం. కమిటీల విషయంలో చోటు చేసుకున్న పరిణామాలపై ఖర్గేతో వెంకట్ రెడ్డి చర్చించినట్లు తెలుస్తోంది.

# రాష్ట్రంలో కౌలు రైతుల ఆత్మహత్యలు పెరుగుతున్నాయి

కౌలు రైతులకు లోన్లతోపాటు, నష్టపరిహార గుర్తింపు కార్డులు ఇవ్వాలని టీజేఎస్ అధ్యక్షుడు కోదండరాం అన్నారు. హైదరాబాద్ సుందరయ్య విజ్ఞానకేంద్రంలో కౌలు రైతుల పరిస్థితులపై రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహించారు. చిన్న, సన్నకారు రైతులకు ప్రభుత్వం ప్రోత్సహకాలు అందించాలన్నారు. రాష్ట్రంలో కౌలు రైతుల ఆత్మహత్యలు పెరుగుతున్నాయని రైతు స్వరాజ్య వేదిక నేతలు ఆరోపించారు. రాష్ట్రంలో వ్యవసాయ రంగాన్ని ధ్వంసం చేస్తున్నారని రిటైర్డ్ IAS ఆకునూరి మురళి తెలిపారు.



# బీఆర్ఎస్ ఆఫీస్ ఓపెనింగ్కు కేటీఆర్ గైర్హాజరు

-మొదటి పేజీ తరువాయి

ల సమస్య వస్తుండటంతో పేరు మార్చి కేసీఆర్ జాతీయపార్టీ అంటున్నాడని విమర్శించారు. పక్క రాష్ట్రాల్లో ఖాళీగా ఉన్నవాళ్లు ఇప్పుడు కేసీఆర్ వెంట వచ్చినా.. త్వరలోనే వాళ్ల భ్రమలు తొలగిపోతాయన్నారు. బీఆర్ఎస్ ఓపెనింగ్ కు కేటీఆర్ హాజరుకాలేదని..అపుడే కుటుంబంలో ప్రకంపనలు మొదలయ్యాయని అన్నారు. కేసీఆర్ కూతురికి ఎక్కువ ప్రాధాన్యత ఇస్తున్నారని.. కొడుకును దూరం పెట్టారనే ప్రచారం కూడా జరుగుతుందన్నారు.

# బీఆర్ఎస్ వైరస్.. బీజేపీ వ్యాక్సిన్

-మొదటి పేజీ తరువాయి

స్పందన వస్తోందని బండి సంజయ్ తెలిపారు. రోజులో 18 గంటల పాటు దేశం కోసం పనిచేస్తున్న మోడీ స్ఫూర్తితో పాదయాత్ర చేస్తున్నట్లు తెలిపారు. క్షేత్ర స్థాయిలో ప్రజలను కలిసి వారి సమస్యలు తెలుసుకునేందుకే ఈ యాత్ర చేపట్టినట్లు వివరించారు. కొన్ని పార్టీలు ఏసీ రూముల్లో కూర్చుని పార్టీ ఎజెండాలు తయారు చేస్తున్నారని.. కానీ తాము జనాల్లో తిరిగి వారి సమస్యల పరిష్కారం కోసం ఎజెండా తయారు చేస్తున్నట్లు తెలిపారు. ఇప్పటి వరకు జరిగిన ప్రజాసంగ్రామ సభలన్నీ సక్సెస్ అయ్యాయని.. గురువారం జరిగే సభ కూడా విజయవంతమవుతుందని తెలిపారు. బీఆర్ఎస్ ఆఫీసులు ఓపెన్ చేయడం కాదు... ప్రజల సమస్యలు తెలుసుకుని పరిష్కరిస్తే ఆ పార్టీని స్వాగతిస్తామని తెలిపారు.

# బోష్ సాఫ్ట్ వేర్ కార్యాలయాన్ని ప్రారంభించిన కేటీఆర్

-మొదటి పేజీ తరువాయి

మొబిలిటీ వ్యాలీ ఏర్పాటు చేస్తామన్నారు. మౌలిక సదుపాయాల కల్పనలో హైదరాబాద్ నగరం వెనక్కి తగ్గేది లేదని అన్నారు. నగర అభివృద్ధికి సీఎం కేసీఆర్ కట్టుబడి ఉన్నారని, దానికి తగిన వేగంతోనే అభివృద్ధి జరుగుతోందన్నారు. ఇండియాలో మూడవ వంతు ఉద్యోగాలు హైదరాబాద్లో క్రియేట్ అయినట్లు కేటీఆర్ తెలిపారు. బోష్ అతిపెద్ద కంపెనీ అని, న్యూ ఏజ్ మొబైల్స్, కార్లలోనూ సాఫ్ట్వేర్ పెరుగుతోందన్నారు. ఆటోమోటివ్ రంగంలో బోష్ మరింత రాటుదేలుతుందని ఆశిస్తున్నట్లు మంత్రి కేటీఆర్ తెలిపారు.

# షర్మిలను ఎందుకు టార్గెట్ చేస్తున్రు

-మొదటి పేజీ తరువాయి

– ప్రతి రోజూ పోలీసులు అడ్డుకుంటున్నారని.. కోర్టు ఉత్తర్వులు ఇచ్చినా బయటకు రానివ్వడం లేదని కోర్టు దృష్టికి తీసుకొచ్చారు.

షర్మిల వల్ల తరుచూ శాంతి భద్రతల సమస్య తలెత్తుతోందని గవర్నమెంట్ ప్రాసిక్యూటర్ వాదించారు. బెయిల్ షరతులను షర్మిల ఉల్లంఘించారని..ఎస్ఆర్ నగర్, అంబేద్కర్ విగ్రహం వద్ద ఘటనలను కోర్టుకు వివరించారు. తన కార్యక్రమాలపై పోలీసులకు ఆమె తప్పుడు సమాచారం ఇస్తోందని చెప్పారు. దీంతో రోడ్లపై ఎటువంటి కార్యక్రమాలు చేపట్టొద్దని.. పోలీసులకు సమాచారం ఇవ్వకుండా బహిరంగ సభలు నిర్వహించొద్దని షర్మిలకు కోర్టు సూచించింది.

# తెరాస మైనార్టీ యువ కార్యకర్తలు బీఎస్పీ లో చేరిక.



- సిద్దు రావణ్ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు.
- యువత రాజకీయాల్లోకి రావాలి అని బహుజన సమాజ్ పార్టీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు సిద్ధు రావణ్ పిలుపునిచ్చారు.

**సంగారెడ్డి /డిసెంబర్ 14(శుభ తెలంగాణ)** సంగారెడ్డి జిల్లాలోని జహీరాబాద్ నియోజకవర్గంలో ని జహీరాబాద్ మండలం, మల్చెల్మ కు చెందిన మైనార్టీ యువకులు బహుజన్ సమాజ్ పార్టీలో చేయడం జరిగింద. ఈ సందర్భంగా సిద్దు రావణ్ మాట్లాడుతూ దేశం అభివృద్ధి చెందాలంటే యువకులు బహుజన్ సమాజ్ పార్టీకి ఓటు వేయించాలని,భవిష్యత్ లో రాబోయేది బహుజన రాజ్యం అని,బహుజన సమాజ్ పార్టీ అధికారంలోకి వస్తే మన బతుకులు బాగుపడతాయని తెలియజేశారు. దేశంలో ఉన్న యువత రాజ్యాధికారం కోసం, కలిస్తే నిలుస్తాం నిలుస్తే గెలుస్తాం గెలిస్తే వ్యవస్థను మార్చేస్తాం అని అన్నారు. బీఎస్పీ లో చేరిన వారిలో అమేర్, ముజీబ్,లతీఫ్,రహ్మెత్, మహ్మద్ సమీ లు తదితరులున్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఇన్చార్జి పి. బాబురావు, బీఎస్పీ మైనార్టీ నాయకులు జుబెర్, ఖాజా,జె జీ ఎస్ అధ్యక్షులు వినోద్ నాయక్, నర్సింలు తదితరులు పాల్గొన్నారు.

# పేద కుటుంబాలకు విద్య వైద్యం అందించేందుకు బిఎల్ఆర్ ట్రస్ట్ రాజీలేని కృషి..

**బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర సీనియర్ నాయకులు బిఎల్ఆర్ ట్రస్ట్ చైర్మన్ బండారి లక్ష్మారెడ్డి.**

**కుషాయిగూడ /డిసెంబర్ 14(శుభ తెలంగాణ)** పేద కుటుంబాలకు విద్యా వైద్యం ఉచితంగా అందించేందుకు బి ఎల్ ఆర్ ట్రస్టు రాజీలేని కృషిని కొనసాగిస్తుందని బిఆర్ఎస్ రాష్ట్ర సీనియర్ నాయకులు ట్రస్ట్ చైర్మన్ బండారి లక్ష్మారెడ్డి పేర్కొన్నారు. ఉస్మానియా యూనివర్సిటీలో 667 ర్యాంకుతో ఎం కామ్ విద్యను అభ్యసించడానికి అర్హత సాధించిన చర్లపల్లి డివిజన్ ఆదర్శనగర్ కి చెందిన గుడిపల్లి బిక్షపతి కూతురు దివ్యాంగురాలైన సంధ్యను బుధవారం సైనిక్పురి లోని ట్రస్ట్ కార్యాలయంలో బండారి లక్ష్మారెడ్డి శాలువాతో సత్కరించి మిఠాయిలు తినిపించి అభినందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థిని సంధ్య తమ ట్రస్టు సహకారంతో ఈసీఐఎల్ లోని వసుంధర మహిళా కళాశాలలో డిగ్రీ చదువులు పూర్తి చేసిందన్నారు. ఓయూలో ఎం కామ్ చదివేందుకు అర్హత సాధించిన సంధ్య కుటుంబానికి ట్రస్ట్ ఎల్లవేళలా తోడ్పాటు ను



అందిస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో బి ఎల్ ఆర్ ట్రస్ట్, కాలనీ సంక్షేమ సంఘం ప్రతినిధులు నేమూరి మహేష్ గౌడ్,ఎక్కిరాల నరసింహ, యాదగిరి తదితరులు పాల్గొన్నారు.

# దేశ రాజధాని ఢిల్లీ నడిబొడ్డున టిఆర్ఎస్ పార్టీ కార్యాలయం ప్రారంభోత్సవం....

## బిఆర్ఎస్ సీనియర్ నాయకులు అభిలాష్ రావు...




**ఢిల్లీ/డిసెంబర్ 14(శుభ తెలంగాణ)** దేశ రాజధాని ఢిల్లీ నడిబొడ్డున పార్టీ అధినేత,ముఖ్యమంత్రి కేసీఆర్ సగర్వంగా బీఆర్ఎస్ పార్టీ కార్యాలయం ప్రారంభోత్సవం సందర్భంగా యావత్ తెలంగాణ సమాజానికి,బీఆర్ఎస్ కార్యకర్తలకు,నాయకులకు శుభాకాంక్షలు తెలిపిన బీఆర్ఎస్ నాయకులు అభిలాష రావు. ఈ సందర్బంగా శుభ తెలంగాణ దిన పత్రిక తో తన సంతోషాన్ని పంచుకున్నారు. అలాగే వారు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర సాదన పోరాట యోదులకు ఆశ్రయం ఇచ్చిన మన టీఆర్ఎస్ పార్టీ ఇప్పుడు బీఆర్ఎస్ పార్టీ గా మారిన శుభ సందర్భంగా ఢిల్లీ లో ఆత్మగౌరవ ప్రతీకను నిర్మించిన సీఎం కేసీఆర్ కి ధన్యవాదాలు తెలిపారు. ఎనిమిదేండ్లుగా మోడీ సర్కార్ వైఫల్యాలే బీఆర్ఎస్ ఆవిర్భావానికి పునాది.

తెలంగాణ రాష్ట్రంలో అమలవుతున్న ప్రజా సంక్షేమ, ప్రగతి విధానాలు బీఆర్ఎస్ వేదికగా దేశం మొత్తానికి పరిచయం అవుతాయి అభిలాష రావు పేర్కొన్నారు.

# భగ్గుమన్న హస్తం- కెసిఆర్ దిష్టిబొమ్మల దగ్ధం

**అడ్డగూడూరు మండల :** తెలంగాణ కాంగ్రెస్ స్ట్రాటజీ, సోషల్ మీడియా వార్ రూమ్ కార్యాలయంపై పోలీసుల దాడి, సీజ్ చేయడం పట్ల రాష్ట్రమంతా కాంగ్రెస్ శ్రేణులు బగ్గుమన్నారు. ముఖ్యమంత్రి కేసీఆర్ దుర్మార్గపు చర్యను నిరసిస్తూ బుధవారం అడ్డగూడూరు మండల కేంద్రంలో హస్తం నేతలు ముఖ్యమంత్రి కేసీఆర్ దిష్టిబొమ్మ దగ్ధం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ పోలీస్ వ్యవస్థ అధికార టిఆర్ఎస్ పార్టీకి తొత్తులుగా పనిచేస్తూ కాంగ్రెస్ పార్టీ కార్యాలయాలపై దాడులు చేస్తూ నాయకులపై అక్రమ కేసులు నమోదు చేస్తున్నారని మండిపడ్డారు. ఇలాంటి సంఘటనలు మళ్ళీ పునరావృత్తమైతే సహించమని హెచ్చరించారు. టిఆర్ఎస్ ప్రభుత్వం ప్రతిపక్షాల గొంతు నొక్కాలని చూస్తుందని, కెసిఆర్ ఇలాగే ప్రజా వ్యతిరేక విధానాలకు పాల్పడితే ప్రజాగ్రహానికి గురికాక తప్పదని అన్నారు. కొట్లాడి తెచ్చుకున్న తెలంగాణ రాష్ట్రం నేడు కుటుంబం పాలు కావడమే కాకుండా ప్రశ్నించే వారి గొంతు నొక్కుతూ ప్రజలను మోసం చేస్తున్నారని వారు విమర్శించారు. సోషల్ మీడియా వేదికగా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల వైఫల్యాలను ఎండగడుతూ వాస్తవాలను ప్రజలకు తెలియ జేస్తున్నందువల్లే బిజెపి టిఆర్ఎస్ కుమ్మక్కై కాంగ్రెస్ పార్టీ వార్ రూంపై దాడికి పాల్పడ్డారని ఆరోపించారు. ఓటమి భయంతోనే బిజెపి టిఆర్ఎస్ అప్రజాస్వామిక చర్యలకు పాల్పడుతున్నారని మండిపడ్డారు. అనంతరం ప్రభుత్వానికి వ్యతిరేకంగా కాంగ్రెస్ నేతలు నినాదాలు చేస్తూ సీఎం కేసీఆర్ దిష్టి బొమ్మను దహనం చేయడంతో వారిని పోలీసులు అరెస్టు చేసి పోలీస్ స్టేషన్ కు తరలించారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ రాచకొండ రమేష్, సీనియర్ కాంగ్రెస్ నాయకులు వల్లంభట్ల రవి, బొమ్మగాని లక్ష్మయ్య, గూడెపు పాండు, మండల కాంగ్రెస్ నాయకులు మారిశెట్టి మల్లేష్, తరాల శ్రీశైలం, రొడ్డ మల్లేష్, బొమ్మగాని సైదులు, ఓబిసిసెల్ కన్వీనర్ గజ్జి లింగమల్లు, పూజారి నాగరాజు, బండి యాదగిరి, కడారి యాదగిరి, యూత్ కాంగ్రెస్ నాయకులు అలుగుబెల్లి సాయి రెడ్డి, బండి మహేష్ తదితరులు పాల్గొన్నారు.

# నూతక్కి వారి వివాహమహోత్సవంలో బిఆర్ఎస్ నాయకులు



మహబూబాబాద్ జిల్లా కేంద్రం యశోద గార్డెన్స్ లో జరిగిన కురవి సర్పంచ్ నూతక్కి పద్మ-నరసింహారావు దంపతుల ద్వితీయ పుత్రిక డాక్టర్ దివ్య-డాక్టర్ హర్ష లుమూడుముళ్ళబందంతో ఒక్కటవుతున్న శుభసమయాన వారికి శుభాశీస్సులు అందించి శుభాకాంక్షలు తెలిపిన భారాస జిల్లా సీనియర్ నాయకులు బజ్జూరి పిచ్చిరెడ్డి ..

ఈ కార్యక్రమంలో సొసైటీ చైర్మన్ గోవర్ధన్ రెడ్డి,భారాస యూత్ రాష్ట్ర నాయకులు గుగులోత్ రవినాయక్ , ఆలయ కమిటీ చైర్మన్ రామునాయక్, సర్పంచ్ ల ఫోరం మండల అధ్యక్షులు యర్రంరెడ్డి సుధాకర్ రెడ్డి,ఆలయ కమిటీ వేస్ చైర్మన్ రాజునాయక్ , కొత్తూరుసిసర్పంచ్. యానాలగంగాధర్ రెడ్డి,భారాస మండల సీనియర్ నాయకులు లక్ష్మీ,రమేష్,గణేష్,బిక్షమయ్య,యతిరాజు,భద్రయ్య,కరుణాకర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు..

# అభిమాన నటుల జన్మదినం సందర్భంగా బియ్యం వితరణ





**భద్రాద్రి :** దగ్గుబాటి రామానాయుడు వంశవాలి సినీ నటులు విక్టరీ వెంకటేష్, రానా దగ్గుబాటి పుట్టినరోజు సందర్భంగా మొరంపల్లి బంజర్ విక్టరీ వెంకటేష్, రానా ఫ్యాన్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో మొరంపల్లి బంజర్ గ్రామంలోని బొజ్జ ఆదినారాయణ కుటుంబానికి 50 కేజీలు, సూరం రమణ కుటుంబానికి 50 కేజీల బియ్యాన్ని వితరణ అందజేశారు. ఇటువంటి వేడుకలు వృధా ఖర్చు కాకుండా ఒక కుటుంబానికి అవసరం తీర్చడానికి ఉపయోగ పడడం హర్షణీయమని గ్రామస్థులు సంతోషాన్ని వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో విక్టరీ వెంకటేష్ రానా ఫ్యాన్స్ సత్యనారాయణ, సాగర్, వెంకటేష్, లాలయ్య, సుధీర్, హరీష్, సాగర్ తదితరులు పాల్గొన్నారు.

# హయత్ నగర్ డివిజన్లో విధులు సరిగా నిర్వహించని పారిశుద్ధ కార్మికులు

- కార్పొరేటర్ కళ్లెం నవజీవన్ రెడ్డి



**ఎల్బీనగర్ :** హయత్ నగర్ డివిజన్ పరిధిలోని పలు కాలనీలు హైకోర్టు కాలనీ, బీడీఎల్ కాలనీ అరుణోదయ కాలనీ సాయి కాలనీ పారిశుద్ధ్య కార్మికులు విధులు సరిగా నిర్వహించడం లేదని కాలనీవాసులు కార్పొరేటరుకు తెలియజేశారు. బుధవారం రోజున స్థానిక కార్పొరేటర్ కళ్యాణ్ నవజీవన్ రెడ్డి స్వయంగా పారిశుద్ధ కార్మికుల పనితీరును పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మరల కాలనీవాసుల నుండి ఎలాంటి ఫిర్యాదులు రాకుండా విధులు సక్రమంగా నిర్వహించాలని హెచ్చరించారు.

# డోర్నకల్ బిజెపి పట్టణ అధ్యక్షులుగా నూతన ఎన్నిక.. దేవా నాయక్.



డోర్నకల్ నియోజకవర్గం బిజెపి పార్టీ ఇంచార్జ్ లక్ష్మణ్ నాయక్ ఆధ్వర్యంలో భారతీయ జనతా పార్టీ డోర్నకల్ మున్సిపల్ బిజెపి నూతన పట్టణ అధ్యక్షుడు దేవా నాయక్ ఏకగ్రీయంగా ఎన్నుకోవడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ టీఆర్ఎస్ పార్టీ ఎన్ని కుట్రలు చేసిన తెలంగాణలో రాబోయే ఎన్నికలలో బిజెపి పార్టీని బలోపేతం చేసి డోర్నకల్ గడ్డపై బిజెపి జెండా ఎగరేస్తామని ధీమా వ్యక్తం చేశారు ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు వద్దిరాజి రామచంద్రరావు, జిల్లా ఇన్చార్జి కట్ట సుధాకర్ రెడ్డి, జిల్లా కార్యదర్శి చీకటి మహేష్, కన్వీనర్ పూర్ణచందర్ రెడ్డి, సీరోల్ మండల అధ్యక్షులు వెంకటేష్, వివిధ మండలాల నాయకులు పార్టీ పెద్దలు తదితరులు పాల్గొన్నారు

# దేశ రాజకీయాల్లో బిఆర్ఎస్ పార్టీ కీలక పాత్ర




- మహేశ్వర మాజీ ఎమ్మెల్యే తీగల కృష్ణా రెడ్డి,
- కప్పాటి పాండురంగా రెడ్డి,

దేశ రాజకీయాల్లో బిఆర్ఎస్ పార్టీ కీలక పాత్ర పోషిస్తుందని మహేశ్వర మాజీ ఎమ్మెల్యే తీగల కృష్ణా రెడ్డి, కప్పాటి పాండురంగా రెడ్డి,
అన్నారు.తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి, వ్యవస్థాపక అధ్యక్షుడు కెసిఆర్ డిల్లీలోని సర్దార్ పటేల్ రోడ్డు చానాక్యపురిలో బిఅర్ఎస్ పార్టీ జాతీయ కార్యాలయ ప్రారంభోత్సవ కార్యక్రమంలో మాజీ మహేశ్వరం శాసనసభ్యులు తీగల కృష్ణా రెడ్డి, టిఆర్ఎస్ మాజీ కార్యదర్శి, రంగారెడ్డి జిల్లా గ్రంథాలయ సంస్థ ఛైర్మన్ కప్పాటి పాండురంగా రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా పాండురంగా రెడ్డి మాట్లాడుతూ దేశ రాజకీయాల్లో బిఆర్ఎస్ కీలక పాత్ర పోషిస్తుందని ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర సాధన కోసం తెలంగాణ రాష్ట్ర సమితి ఏర్పాటు చేసి 14 సంవత్సరాలు పాటుగా సుదీర్ఘ పోరాటం చేసి సకలజనులను ఏకం చేసి తెలంగాణ రాష్ట్రాన్ని సాధించిన మహోన్నత నాయకుడు సీఎం కేసీఆర్ అన్నారు.తెలంగాణ పథకాలు నేడు దేశానికే ఆదర్శంగా ఉన్నాయిని, తెలంగాణ పథకాలు దేశంలో అమలు కావాలంటే బిఆర్ఎస్ ప్రభుత్వం తోనే సాధ్యమని,అన్ని రాష్ట్రాల ముఖ్యమంత్రులు,సీనియర్ నాయకులు కెసిఆర్ పక్షాన ఉన్నారని అన్నారు.తెలంగాణ రాష్ట్ర ప్రజలు,దేశ ప్రజానీకం కెసిఆర్ గారికి అండగా ఉండి కుల,మత రాజకీయాలు చేసే పార్టీ లను చరమగీతం పాడాలని ఆ సమయం బిఆర్ఎస్ తో అసన్న మైనదని అన్నారు.దేశంలో పెట్రోల్, డీజిల్, గ్యాస్, పాలు ఉత్పత్తుల ధరలు పెంచి సామాన్యుల నడ్డివిడుస్తున్నారని పాండురంగా రెడ్డి అన్నారు. నాయకత్వంలో దేశ రాజకీయాల్లో కీలక పాత్ర పోషించేందుకు భారత రాష్ట్ర సమితి ఏర్పాటు చేయడం జరిగిందని అని తెలిపారు. కేసీఆర్ నాయకత్వంలో భారతదేశ రాజకీయాల్లో తెలంగాణ రాష్ట్రంలో ఎన్నో విప్లవాత్మక సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టి తెలంగాణ రాష్ట్రంలో అన్ని వర్గాల ప్రజల దీవెనలు పొందిన ఏకైక ముఖ్యమంత్రి కేసీఆర్ అని రైతులు సంక్షేమమే తనధ్యేయంగా పరిపాలన కొనసాగిస్తున్నారు అని అన్నారు.
స్వాతంత్రం వచ్చాక తెలంగాణలో ఇంత అభివృద్ధి ఏ ముఖ్యమంత్రి కూడా చేయలేదని భారతదేశ రాజకీయాలలో బీఆర్ఎస్ పార్టీ కెసిఆర్ నేతృత్వంలో అన్ని రాష్ట్రాలలో విస్తరించాలని కెసిఆర్ సేవలు దేశ ప్రజలందరికీ ఉపయోగపడాలని ఆకాంక్షిస్తున్నాను అనిఅన్నారు.
బిఆర్ఎస్ పార్టీ మరెన్నో విజయాలు సాధించాలని పాండురంగా రెడ్డి ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో
మహేశ్వరం నియోజకవర్గ కాంటెస్టడ్ ఎమ్మెల్యే కొత్త మనోహర్ రెడ్డి, బడంగ్ పేట్ నాయకులు బొల్లారం వెంకట్ రెడ్డి, యాతం బాల్ రాజ్ యాదవ్, కోల శ్రీనివాస్ జి. సంతోష్ ముదిరాజ్ మహేశ్వరం నాయకులు మహేశ్వరం టిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు రాజు నాయక్, పార్టీ మర్కట్ కమిటీ సభ్యుడు మాదారం అంజనేయలు గౌడ్,రాఘవేందర్ తదితరులు పాల్గొన్నారు.

## కెసిఆర్ దిష్టిబొమ్మ దగ్ధం చేసి నిరసన వ్యక్తం చేసిన


- ఎన్ఎస్యుఐ రంగారెడ్డిజిల్లా ప్రధాన కార్యదర్శి
- తల్లోజు వినోద్ చారి




కాంగ్రెస్ వార్ రూమ్ పై దాడి కి నిరసనగా కందుకూరు మండల కేంద్రంలో ఎన్ఎస్యూఐ నాయకుల ఆధ్వర్యంలో కందుకూరు మండల చౌరస్తాలో కెసిఆర్ దిష్టిబొమ్మ దగ్ధం చేసి నిరసన ఎన్ ఎస్ యు ఐ నాయకుల నిరసన నిరసన వ్యక్తం చేయడం జరిగిందని ఎన్ఎస్యుఐ రంగారెడ్డిజిల్లా ప్రధాన కార్యదర్శి
తల్లోజు వినోద్ చారి అన్నారు. కెసిఆర్ ప్రభుత్వం గత అర్ధరాత్రి కాంగ్రెస్ పార్టీ వ్యూహకర్త సునీల్ కనుగోలు కార్యాలయం పై పోలీసులు దాడి చేసి సభ్యులను అరెస్ట్ చేసి రికార్డులు సీజ్ చేయడం దుర్మార్గమైన చర్యగా భావిస్తున్నాం.. టిపిసిసి రాష్ట్ర అధ్యక్షులు రేవంత్ రెడ్డి గారు ఇచ్చిన పిలుపుమేరకు రంగారెడ్డి జిల్లా ప్రధాన కార్యదర్శి తల్లోజు వినోద్ చారి గారి ఆధ్వర్యంలో ఎన్ఎస్యూఐ నాయకులు కేసీఆర్ ప్రభుత్వ తీరును ఎండగడుతూ నిరసన తెలుపుతూ కందుకూరు మండల కేంద్రంలో కేసీఆర్ ప్రభుత్వ దిష్టి బొమ్మను దహనం చేసి నిరసన తెలిపారు. ఈ సందర్భంగా తల్లోజు మాట్లాడుతూ కెసిఆర్ అవినీతి ఆక్రమాలను ప్రజల్లోకి తీసుకెళ్లడం తప్పా అని ప్రశ్నించారు...టిఆర్ఎస్ ప్రభుత్వం పూర్తిగా అవినీతిమయంగా మారిందని వారి కుటుంబం జైలుకు వెళ్లడం ఖాయమని ఇది తెలిసి భ్రమలో ఉన్న కేసీఆర్,కేటీఆర్ కాంగ్రెస్ పార్టీని అస్థిరపరిచేందుకు కుట్రలు జరుపుతున్నారని ఆరోపించారు.కెసిఆర్ ప్రభుత్వ దాడులకు బెదిరేది లేదని ప్రజల్లో కాంగ్రెస్ పార్టీకి బలమైన మద్దతు ఉందని ప్రజావ్యతిరేక విధానాలను కాంగ్రెస్ పార్టీ ప్రజల్లోకి తీసుకెళ్తుందని,దానికి ఆపే శక్తి ఎవరికీ లేదని ఆరోపించారు...ఇలాంటి దాడులకు,కేసులకు కాంగ్రెస్ పార్టీ భయపడేది లేదని,కేసీఆర్ ప్రభుత్వం వచ్చే ఎన్నికల్లో ప్రజా ఆగ్రహానికి గురికాక తప్పదని హెచ్చరించారు... ఈ కార్యక్రమంలోమండల నాయకులు అల్లేటి ప్రభాకర్,నహీమ్, అసాద్, శివాజీ,అజమాద్, కుమార్, రాజు,నాయకులు పాల్గొన్నారు


## నియోజవర్గంలో బీజేపీ నూతన కమిటీ ఎన్నిక.

- బిజెపి పార్టీ బలోపేతనం చేసి డోర్నకల్ గడ్డపై బిజెపి జెండా ఎగరేయడమే లక్ష్యం.
- లక్ష్మణ్ నాయక్



నియోజవర్గంలో నూతనంగా కమిటీ ఎన్నిక ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షులు వద్దిరాజి రామచంద్రరావు, జిల్లా ఇన్చార్జి రాష్ట్ర అధికార ప్రతినిధి కట్ట సుధాకర్ రెడ్డి నియోజవర్గ ఇన్చార్జి లక్ష్మణ్ నాయక్ జిల్లా ప్రధాన కార్యదర్శి నియోజకవర్గం నిర్వహించడం జరిగింది ఈ కార్యక్రమంలో నియోజకవర్గంలోని అన్ని మండలం నుండి అధ్యక్షులు ప్రధాన కార్యదర్శులు తోపాటు జిల్లా స్థాయి నాయకులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు . జిల్లా ఇన్చార్జి కట్ట సుధాకర్ రెడ్డి మాట్లాడుతూ నియోజకవర్గం లో బిజెపి పార్టీని బలోపేతం చేయవలసిందిగా దిశ నిర్దేశం చేశారు. అదేవిధంగా డోర్నకల్ పట్టణ అధ్యక్షులు దేవనాయక్ నియమించడం జరిగింది. మరిపెడ టౌన్ అధ్యక్షునిగా భూక్యా లింగ్య నాయక్ ఎన్నుకోవడం జరిగింది. మరిపెడ రూరల్ మండలం అధ్యక్షులు గా బింగి రమేష్ యాదవ్ ఎన్నుకోవడం జరిగింది. పట్టణ ఉపాధ్యక్షుడు శ్రీనివాస్ నాయక్ జిల్లా కార్యవర్గ సభ్యులుగా నియమించడం జరిగింది. వీరి అందర్నీ నియమించి శు భాకాంక్షలు తెలపడం జరిగింది అదేవిధంగా ముగ్గురు అధ్యక్షులు రాష్ట్ర అధ్యక్షులు బండి సంజయ్ కుమార్ జిల్లా అధ్యక్షులు రామచంద్ర రావుకు జిల్లా ఇన్చార్జి కట్ట సుధాకర్ రెడ్డి కు డోర్నకల్ నియోజకవర్గ ఇన్చార్జి లక్ష్మణ్ నాయక్ కు జిల్లా ప్రధాన కార్యదర్శి చీకటి మహేష్ కు నియోజకవర్గం కన్వీనర్ పూర్ణచందర్ రెడ్డి కి ప్రత్యేక ధన్యవాదాలు తెలుపడం జరిగింది. పార్టీ నియమించినందుకు అనుగుణంగా పార్టీ కార్యకలాపాలకు అదే విధంగా పార్టీని బలోపేతం చేయడంలో మా వంతు కృషి చేస్తామని హామీ ఇవ్వడం జరిగింది. డోర్నకల్ నియోజకవర్గంలో కాషాయపు జెండా ఎగరేస్తామని ధీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో జగన్,హుస్సేన్, వెంకటరమణ, వీరన్న,రమేష్, గణేష్, ధర్మారపు వెంకన్న మునవత్ రమేష్, వెంకట్ రెడ్డి, రమేష్ నాయక్, సుమన్ నాయక్, వెంకటేష్,కురవి మండల అధ్యక్షులు నాగరాజు,జిల్లా కార్యవర్గ సభ్యులు మాచర్ల నవీన్, రేణు గౌడ్, శ్రీనివాస్, దంతలపల్లి సాయి, మురళి తదితరులు పాల్గొన్నారు.

## పూలమాలవేసి నివాళులర్పించిన గుడ్ల వెంకన్న



సూర్యాపేట జిల్లా మద్దిరాల మండలం లోని గోరెంట్ల సర్పంచ్ దామర్ల వెంకన్న తల్లి ఆకాల మరణం పొందిన విషయం తెలుసుకున్న మండల ఎంపీపీ గుడ్ల ఉపేంద్ర వెంకన్న మరియు జడ్పీటీసీ కన్నె సూరంభ వీరన్న, వారి పార్టీవ దేహానికి పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో మద్దిరాల ఎంపీటీసీ మార్తా అనిత కృష్ణమూర్తి, గోరెంట్ల ఎంపీటీసీ సిరంశెట్టి వెంకన్న మరియు సర్పంచ్లు వెంకన్న, గౌతమి రాజు మండల నాయకులు చంద్రమౌళి గ్రామ బీఆర్ఎస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఆమనగల్ మున్సిపల్ పాలకవర్గం నిర్లక్ష్యానికి నిదర్శనం

టిఆర్ఎస్ పార్టీ మున్సిపల్ అధ్యక్షులు నేనావత్. డా"పత్య నాయక్





**ఆమనగల్,రంగారెడ్డి :** ఆమనగల్ మున్సిపాలిటీ పాలకవర్గం నిర్లక్ష్యానికి అమనగల్ బీసీ హాస్టల్ ముందు మున్సిపాలిటీలో ఉన్న చెత్త తీసుకొచ్చి నడిరోడ్డు మీద వేయడం ఆమనగల్ మున్సిపాలిటీ పాలకవర్గ%శీ% చేతకాని నిర్లక్ష్యానికి నిదర్శనమని టిఆర్ఎస్ పార్టీ మున్సిపల్ అధ్యక్షులు నేనావత్. డా"పత్య నాయక్ అన్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అదేవిధంగా అమనగల్ స్వచ్ఛ మున్సిపాలిటీగా చేస్తామని నడిరోడ్డులో చెత్త వేయడం చెత్త వేసి అక్కడ ఎన్నో ఏళ్ళ నుంచి జీవన ఉపాధి పొందుతున్న ముదిరాజులు గంగపుత్రులు చేపలు అమ్ముకుంటూ ముదిరాజులను ఉన్నపలంగా అక్కడ నుంచి తీసేయమని చెప్పి ఆమనగల్ మున్సిపాలిటీలో ఉన్న చెత్తను కుక్క శవాలు పందుల శవాలు,తీసుకొచ్చి అక్కడ పడేయడం ఎంతవరకు న్యాయమని అని వాళ్లకి ప్రత్యామ్నాయంగా ఏదో ఒకచోట వాళ్ల వ్యాపారం జరిగే విధంగా స్థలం చూపించి ముదిరాజులకు జీవన ఉపాధి కల్పించాలని డిమాండ్ చేశారు. ముందు ఆలోచన లేకుండా నివాసన యోగ్యం అయినా స్థలంలో డంపింగ్ యార్డ్ నిర్మించి ప్రజలకు ఇబ్బందులకు గురి పెడుతున్నారని వెంటనే ప్రజలకు దూరంగా ఉండే విధంగా అనువైన స్థలానికి ఎంపిక చేసి డంపింగ్ యార్డ్ నిర్మించాలని డిమాండ్ చేశారు. రాబోయే కాలంలో ఈ మున్సిపాలిటీలో ప్రజల పక్షాన బిఆర్ఎస్ పార్టీ ఎప్పుడు ప్రజలకు అండగా ఉంటుందని బిఆర్ఎస్ పార్టీ మున్సిపల్ అధ్యక్షులు నేనావత్. పత్య నాయక్ అన్నారు. చెప్పడం ఈ కార్యక్రమంలో అమనగల్ మున్సిపాలిటీ వర్కింగ్ ప్రెసిడెంట్ చుక్క నిరంజన్ గౌడ్, టిఆర్ఎస్ నాయకులు తల్లోజు రామకృష్ణ, సయ్యద్ ఖలీల్, గుత్తి బాలస్వామి మున్సిపాలిటీ జనరల్ సెక్రెటరీ ఎనుమల్లరమేష్, మున్సిపాలిటీ యూత్ అధ్యక్షులు దేరంగుల వెంకటేష్, ఉపాధ్యక్షులు పూసల భాస్కర్, బిఆర్ఎస్ మున్సిపాలిటీ కార్యదర్శి వద్దేమోని శివకుమార్, మాజీ వార్డు మెంబర్ సాయిలు, మల్లేష్ నాయక్, ఎస్సీ సెల్ అధ్యక్షులు లండం. యాదయ్య, మున్సిపాలిటీ మైనార్టీ యూత్ అధ్యక్షులు ముజాహిద్, టిఆర్ఎస్ మున్సిపాలిటీ వర్కింగ్ యూత్ ప్రెసిడెంట్ మద్దూరి ఆనంద్, జంతుక కిరణ్, రంజిత్, లండం. గిరి, అరుణ్ కుమార్, రాములు, అఫ్రోజ్, యాదయ్య, విటాయిపల్లి రమేష్, కొమ్ము ప్రసాద్, విక్రమ్, అల్లాజి, సైదులు, యాదమ్మ, బాలకృష్ణ, రాంబాబు, గణేష్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

## సేవాలాల్ మహారాజ్ జయంతి ని దేశవ్యాప్తంగా సెలవు దినంగా ప్రకటించాలి

గిరిజన విద్యార్థి సంగం ఆందోల్ నియోజకవర్గం అధ్యక్షులు దినేష్ నాయక్



ఈ రోజు నిర్వహించిన సంగం సమావేశంలో గిరిజన విద్యార్థి సంగం ఆందోల్ నియోజకవర్గం అధ్యక్షులు దినేష్ నాయక్ మాట్లాడుతు భారతదేశంలో 15 కోట్లు గల బంజారా గిరిజనుల ఆరాధ్య దైవం బాల బ్రహ్మచారి శ్రీశ్రీశ్రీ సంత్ సేవాలాల్ మహారాజ్ ఫిబ్రవరి 15 జయంతిని దేశవ్యాప్తంగా సెలవు దినంగా ప్రకటించాలని డిమాండ్ చేశారు దేశంలో కులాల వారి మతాలవారీగా వారి వారి పండుగలకు, వారి గురువుల జయంతి కి ప్రతి ఒక్కరికి సెలవులు ప్రకటించింది,బంజారాలకు మాత్రమే సెలవు లేదు భారతదేశంలో ప్రత్యేక వేష భాష సాంస్కృతి సాంప్రదాయం గల జీవన విధానం కలిగి ఉన్నారు బంజారా జాతి వారు 29 రాష్ట్రాలలో ఏకైక లంబాడ భాషలో మాట్లాడే జాతి లంబాడ జాతి అలాంటి వారిని ఏకం చేసి బంజారాల సమాజాభివృద్ధికి కృషిచేసి బంజారాలను చైతన్యపరిచి దశ దిశ చూపి హైందవ ధర్మం గొప్పతనం విశిష్టతలను తెలియజేసిన బంజారాల మార్గదర్శి మత మార్పిడిలను అరికట్టడం క్షేత్ర ధర్మాన్ని రక్షించడం బంజారాలను భక్తి మార్గంలో నడిపించిన బంజారాల ఏకైక గురు సేవాలాల్ మహారాజ్ జయంతి సందర్భంగా దేశంలోని అన్ని తండాల్లో భవాని మాత, సేవాలాల్ మహారాజ్ ఆలయాల వద్ద సాంస్కృతి సాంప్రదాయాలతో పెద్ద ఎత్తున మహా బోగ్ బండార్ పూజాలను నిర్వహించుకుంటారని అట్టి రోజును కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు సెలవు దినంగా ప్రకటించాలని కోరారు ఈ కార్యక్రమం లో సంఘము నాయకులు సతీష్ అకేష్ రాకేష్ రాహుల్ ఆనంద్ సంతోష్ నవీన్ గణేష్ తదితరులు పాల్గొన్నారు


## బీసీ విద్యార్థి యువజనుల పోరుయాత్ర ను విజవంతం చేయాలి

- ఆరేగంటి నాగరాజు గౌడ్ బీసీ విద్యార్థి సంఘం కేయూ ఇంచార్జి



కాకతీయ యూనివర్సిటీ లో నాగరాజు మాట్లాడుతూ నేడు ఉదయం 11 గంటలకు ఆర్ట్స్ సైన్స్ కాలేజ్ ఆడిటోరియంలో జరగబోయే బీసీ విద్యార్థి యువజనుల పోరు యాత్రలో బహుజన విద్యార్థులు బీసీ విద్యార్థులు యువజనులు మేధావులు పెద్ద సంఖ్యలో పాల్గొని విజవంతం చేయాలన్నారు అదేవిదంగా,ఈ పోరు యాత్ర బీసీ హక్కులకోసం అని చదువు సామాజిక న్యాయం కోసం అని మన బీసీ సమాజానికి విద్య సంస్థలలో అధిక బిల్లులను మోపడం మెస్ చార్జీలు పెంచకపోవడం మన బీసీ సమాజాన్ని కేవలం ఓట్లు వేయడానికి తప్ప అభిరుద్దిని నోచుకోలేదు మనవాళ్లకు గుర్తింపు లేదు మన కులపైన కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు చిన్న చూపు చూస్తావున్నారు ఓట్లు మనవి సీట్లు వాళ్ళవి అవుతున్నవి ఒక్క సారి ఆలోచన చేయవలసిన అవసరం మన పైన ఉంది మన వర్గాలు ఇంకా ఎంతకాలం అగ్రవర్ణ నాయకుల క్రింద బానిసలుగా ఉండాలి అందుకే మన హక్కులను మనం సాదించుకుందాం మన ఓట్లు మన వర్గాల వారికి వేసి గెలిపిద్దాం చట్ట సభలకు పంపిద్దం అగ్రవర్ణాల కు రిజర్వేషన్లు 10 శాతం పెంచారు మరి బీసీలు 50 శాతం ఉంటే 27 శాతం బీసీ రిజర్వేషన్లు అమలు అవుతువునవి అంటే ఒక్క సారి ఆలోచన చేయాలి కేంద్రం బీసీ లపైన కుట్ర చేస్తా ఉంది బీసీ గణన చేయకుండా అడ్డుపడుతుంది బీసీ రిజర్వేషన్లు పెంచడం లేదు రాష్ట్రంలో రాష్ట్ర ప్రభుత్వం బీసీలకు గోర్లు బర్లు చేపలు ఇస్తుంది ప్రభుత్వం అంటే మన వర్గాల పైన చిత్త శుద్ధి ఏమాత్రం కనపడటం లేదు అని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వల పైన మండిపడ్డారు.

## ఎమ్మెస్ఎఫ్ జాతీయ మహాసభ విజయవంతం చేయండి



జనవరి 04 ఛలో పాలమూరు మాదిగ విద్యార్థుల జాతీయ మహాసభను విజయవంతం చేయాలి.ఎమ్మెస్ఎఫ్ జాతీయ మహాసభ విజయవంతం చేయడం కోసం ఎమ్మెస్ఎఫ్ సంస్థాగత నిర్మాణ ప్రక్రియలో భాగంగా యూనివర్సిటీ నూతన కమిటీ మరియు హాస్టళ్ళ కమిటీల ఏర్పాటుపై కాకతీయ విశ్వవిద్యాలయ అతిథి గృహం నందు డాక్టర్ వద్దేపల్లి మధు మాదిగ అధ్యక్షతన ముఖ్యుల సమావేశాన్ని నిర్వహించడం జరిగింది. ఎస్సీ రిజర్వేషన్ల వర్గీకరణను సాధించే యుద్ధంలో జాతిని గెలిపించాల్సిన బాధ్యత మాదిగ విద్యార్థుల మీద విద్యావంతుల మీదనే ఉందని, జాతి భవిష్యత్తు కోసం జరిగే ఈసంగ్రామంలో భాగమై మందకృష్ణ మాదిగ అడుగులో అడుగై హక్కుల కోసం ఐక్యంగా ఉద్యమించాలని మనవి. అందుకు యూనివర్సిటీలో మాదిగ స్టూడెంట్ ఫెడరేషన్ ను సంస్థాగతంగా బలోపేతం చేసుకొని నిర్మాణాత్మకమైన శక్తిగా మాదిగ విద్యార్థులు తయారు కావాలని ఆ దిశగా శ్రమించాలని ప్రకటన.ఈ కార్యక్రమంలో ఎమ్మెస్ఎఫ్ కేయు నేతలు శాగంటి చంద్రశేఖర్ మాదిగ,కుమ్మరి శ్రీనాథ్ మాదిగ, బరిగల రమేష్ మాదిగ, నెంట పరమేష్ మాదిగ,శశి కుమార్ మాదిగ,భగత్ మాదిగ,కరుణాకర్ మాదిగ,సంతోష్,రాథోడ్, మనోజ్ లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.

Edited, Printed, Published & Owned by Sri N.C. Shekar.Corporate Office : Rama Krishna Publications, D. No: 8-3-319/8,Flat No:304 Prasanthiram Towers, Ameerpet, Hyderabad, Telangana- 35, India.RNI-TELTEL/2017/72695,Editor :N.C.Shekar.Cell :7799911110.Email:subhatelangana@gmail. com